ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం । 11 । అక్టోబరు । 2025 పేజీలు 6

## ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాతృమూర్తికి సీఎం ఘననివాళి

4





# బంగారం వ్యాపారులు సిండికేట్?



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 10. (ప్రజాజ్యోతి)**

బంగారం స్టాక్ మార్కెట్ పై ఆధారపడి ఉంటుంది అన్న విషయం అందరికీ తెలిసిన విషయమే అయితే రోజురోజుకు బంగారం ధర హెచ్చుతగ్గులు జరుగుతుంటాయి. అయితే ఈ సిండికేట్ వ్యాపారస్తులు చీకటి వ్యాపారాన్ని మొదలుపెట్టి బంగారాన్ని తక్కువ రేటుకు ఎక్కువ మొత్తంలో కొనుక్కోలు చేసి ఎక్కువ రేటు సమయంలో బ్లాక్ చేసిన బంగారాన్ని బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని విశ్వాసనీయ సమాచారం.?

5





# ఘనంగా గౌరారంలో బోనాల ఊరేగింపు




గాంధారి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో శుక్రవారం బోనాల ఉత్సవాన్ని గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇల్లు నుంచి మహిళలు రంగురంగుల దుస్తుల్లో బోనాలు ఎత్తుకుని గ్రామ దేవతకు అర్పించారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా బోనాలను తీసుకువెళ్లి భక్తి వాతావరణాన్ని నెలకొల్పారు.గ్రామ దేవతకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న భక్తులు నూతన ఉత్సాహంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవం సందర్భంగా యువతులు, పిల్లలు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ ం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని దేవతలను ప్రార్థించారు. అనంతరం వనం బోజనాలు ఏర్పాటు చేసి గ్రామస్తులు ఆనందంగా గడిపారు.

# బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

సదాశివనగర్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని మోసపూరిత హామీలు ఇచ్చి మరోసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని బీసీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఓట్ల కోసం బీసీలను వాడుకోవడం కాంగ్రెస్ పార్టీకి అలవాటైందని వారు ఆరోపించారు. గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి తీరుతామని ప్రగల్బాల్ పలికిన కాంగ్రెస్ పార్టీ అమలు చేయడంలో బీసీలను మోసం చేసిందన్నారు. పనికిరాని జీవోలు తీసుకువచ్చి ఇక ఎన్నికలు నిర్వహిస్తామని హడావుడిచేసిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరోసారి బీసీలను వంచిందని పేర్కొన్నారు. అధికారం కోసం బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి త్వరలోనే బీసీల అందరు కలిసి ఆ పార్టీని బంగాళాఖాతంలో కలుపుతారని వారు పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం తొమ్మిదో షెడ్యూల్లో పెట్టి కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన కాంగ్రెస్ పార్టీ కేవలం జీవోల పేరుమీద స్థానిక సంస్థల ఎన్నికలని హడావుడి చేసి భంగపాటు గురయింది అన్నారు. కేవలం ఎన్నికలను కాలయాపన చేయడానికి బీసీల భుజం మీద తుపాకి పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేల్చారన్నారు. ఇప్పటికే గ్రామాల్లో రెండేళ్లుగా స్థానిక సంస్థల ప్రజాప్రతిని లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు చీమకుట్టినట్టుగా లేదన్నారు. కేవలం తమ పదవులు ఉంటే చాలు ప్రజలు ఉంటే ఏమి పోతే ఏమి అనే దుర్బుద్ధితో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిపాలన చేస్తున్నారని వారు ఆరోపించారు. బాధ్యత గల చదువులు చదివిన ఐఏఎస్ ఆఫీసర్ తప్పుడు నిర్ణయాలు తీసుకున్నప్పుడు ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం కూడా తప్పు అవుతుందని వారు పేర్కొన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ప్రయత్నాలను రాజ్యాంగబద్ధంగా చెల్లవని అధికారులు చెప్పవలసి ఉందన్నారు. ఈ సమావేశంలో సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, బీసీ నాయకులు కాలాలి సాయ గౌడ్, చాకలింగం ,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ వ్యతిరేకులారా ఖబర్దార్.

**-బీసీలను ఎదగకుండా కుట్రలు పన్నుతున్నారు**

**-రాజకీయ పార్టీలు అన్నీ స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నాయి**

**-42% రిజర్వేషన్ అమలయ్యే వరకు పోరాటాలు ఆగవు**

భిక్కనూరు, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)
బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టేను నిరసిస్తూ బిసి వ్యతిరేకుల దిష్టిబొమ్మలను కామారెడ్డి మున్సిపల్ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, నీల నాగరాజు ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం నుండి ర్యాలీగా బయలుదేరి నిజాంసాగర్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మల దహనం చేసి ఆందోళన నిర్వహించబడింది. బీసీ సంక్షేమ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు.కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావని అన్నారు.అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు వారి స్వలాభం కొరకు డ్రామాలు ఆడుతున్నాయని,ఒక పార్టీపై ఎక్కువ పార్టీ ఆరోపణలు చేసుకుంటూ, బీసీలను బలి పశువులను చేశారని ఆయన మండిపడ్డారు.అగ్రవర్ణాల వారు ఎలాంటి పోరాటాలు చేయకుండానే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చడానికి ఎందుకు నిరాకరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు.రానున్న రోజుల్లో బీసీల రిజర్వేషన్లు అమలు పరచకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.బీసీ రిజర్వేషన్లు అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నప్పటికీ కూడా, పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తూ..రాజకీయంగా ఎదగకుండా చేస్తున్నారని ఆయన మండిపడ్డారు .రాష్ట్ర ప్రభుత్వం అగ్రవర్ణాల వారికి తొత్తుగా పని చేస్తుందా అని ప్రశ్నించాడు .ఈ విషయం పట్ల ప్రభుత్వం త్వరగా స్పందించకుంటే గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి ఉద్యమాలు ఆగవని హెచ్చరించాడు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభ లక్ష్మణ్ యాదవ్, యాదగిరి, మోహనాచార్య, అబ్దుల్ అజీజ్, నారాయణరావు, రమేష్ ,వెంకట్, కొత్తపల్లి మల్లయ్య పాల్గొన్నారు.





## పంటల్లో పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

**రైతులకు ఏవో ప్రజాపతి సూచన**

సదాశివనగర్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)
పంటల్లో పురుగును గమనిస్తే వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు మండల వ్యవసాయ అధికారి కె.ప్రజాపతి సూచించారు. సదాశివనగర్ మండలంలోని మర్కల్ గ్రామ శివారులో సాగు చేస్తున్న పత్తి, వరి పంటలను శుక్రవారం రైతులతో కలిసి పరిశీలించారు. పత్తి పంటలో పోషక లోపాలు మరియు పురుగు ఉధృతి అధికంగా ఉండడం వలన ఏంటా జోలోని ఆకులు జాజురంగులో మరి పూత కాత తక్కువగా ఉంటుందన్నారు . దీని నివారణ కొరకు మెగ్నీషియం సల్ఫేట్ 1కేజీ ఎకరానికి పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పిసికారి చేయాలని రైతులకు సూచించారు. అలాగే ఫిబ్రోనిల్ 200 ఏం.ల్ ను పిచికారి చేయాలన్నారు. వరి పంటలో ఎక్కువగా కంకినల్లి దోమపోటు తెగుళ్ల వలన గింజలు నల్లగా మారడం ఆకులపై మచ్చలు మొదలు కుళ్ళిపోవడం జరుగుతుందని అన్నారు. తెగుళ్ల నివారణ కొరకు టేబు కోనజోల్ ఎకరానికి 50 శాతం, కంకి నల్లి నివారణ కొరకు స్పైరో మెషిన్ ఎకరానికి 100 ఎంఎల్, దోమపోటు నివారణ కొరకు డైనోటె ఫ్రాన్ 100 ఎంఎల్ ఎకరాకి పిచ్చకారి చేయాలని చెప్పారు. అనంతరం ఏవో మాట్లాడుతూ గ్రామాలలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పంటలను పరిశీలిస్తూ రైతులకు పలు సలహాలు సూచనలు చేస్తున్నారని అన్నారు. పంటల్లో పురుగుదృతిని గమనిస్తే ఏ ఈ ఓ లకు తెలియజేసి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.




## జిపి భవన నిర్మాణ పనుల పరిశీలన

**పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూసుకోవాలి**

**డి ఎల్ పి ఓ సూచన**

సదాశివనగర్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)
గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని డి.ఎల్.పి.ఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. సదాశివనగర్ మండలం ఉత్తనూర్ వజ్జా పల్లి గ్రామాలలో శుక్రవారం శానిటేషన్ పనుల నిర్వహణ ను మండల పంచాయతీ అధికారి సురేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఉత్తునూర్ గ్రామంలోని వీధుల్లో పర్యటించి చేపడుతున్న పారిశుద్ధ్య పనులు మరియు గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం వజ్జాపల్లి గ్రామంలో సానిటేషన్ పడడం పరిశీలించిన అనంతరం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామపంచాయతీ రికార్డులను చూసి పలు సూచనలు చేశారు. సదాశివ నగర్ మండలంలో ని మల్లుపేట్ సజా నాయక్ తండా లక్ష్మీ నాయక్ తండా లింగంపల్లి దగ్గి వజ్జా పల్లి తుక్కోజువాడి ఏడు గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు మంజూరు కాగా పలుచోట్ల నిర్మాణాల పనులు జరుగుతున్నాయని డి ఎల్ పి ఓ తెలిపారు. కార్యక్రమంలో ఎం పి ఓ సురేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శులు రాహుల్ గౌడ్, మాధవిలత గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కాంట్రాక్టర్ కమలాకర్ రావు తదితరులు ఉన్నారు.

## బీసీలకు 42% ఆర్డినెన్స్ పై గవర్నర్ సంతకం చేయాలి.



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 10
తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసిన తర్వాత రాష్ట్ర మంత్రివర్గం కేబినెట్ తీర్మానం చేసి అసెంబ్లీలో మండలిలో బిల్లు పాస్ చేసి ఇట్టి బిల్లుకు అన్ని పార్టీల మద్దతు కూడగట్టి ఇట్టి లేఖను గవర్నర్ వద్దకు తీసుకెళ్లి ఉంచగా ఆట్టి పెండింగ్ ఉన్న ఆర్డినెన్స్ పై సంతకం చేసి బీసీలకు 42% చట్టబద్ధత కల్పించాలని కోరడమైనది ఈ సందర్భంగా బిక్నూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్ గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లు బీసీలకు 42% శాతం ఆర్డినెన్స్ పై సంతకం చేసి బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేయడమైనది.

## ఉద్యమ స్ఫూర్తితో బిసి రిజర్వేషన్ సాధిద్దాం: గంగల రవీందర్

- ఇది కేవలం రిజర్వేషన్ పోరాటం కాదు
- బీసీల హక్కు, గౌరవం, సమానత్వ పోరాటం




భిక్కనూరు అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలోని సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంత కాలయాపన జరిపిన చివరికి విజయం బీసీల దేనని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఉద్యమాలు బీసీలకు కొత్త కాదని, స్వరాష్ట్ర పోరాటంలో బీసీలది కీలక పాత్రని, బీసీలు దేశానికి వెన్నెముక అయినప్పటికీ పాలనలో మాత్రం పక్కన పెడుతున్నారు అని ఇకనైనా బీసీ యువత మొద్దు నిద్ర నుండి లేచి, హక్కుల కోసం గళం విప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రభుత్వాపిలుపునిచ్చాడు బీసీల హక్కులను మనం సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చాడు.

## జర్నలిస్టులపై మహేశ్వరి ఆయిల్స్ దౌర్జన్యం.

- ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దౌర్జన్యమా
-విలేఖరికి లేని విలువ సామాన్యునికి ఉంటుందా
- 500 ఇస్తా తాగి పడుకో అన్న మేనేజర్

భిక్కనూరు అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలోని జంగంపల్లి శివారులో గల సర్వేనెంబర్ 886 లో గల మహేశ్వరి ఆయిల్ పరిశ్రమ గత సంవత్సరంలో ఏర్పడింది. ఈ పరిశ్రమ పట్ల అంతంపల్లి, జంగంపల్లి గ్రామస్తులు కొంతమంది ఫిర్యాదు చేయగా అక్కడి పరిస్థితులను తెలుసుకుందామని వెళ్లిన పత్రికా విలేకరుల పైన పరిశ్రమ మేనేజర్ అంకుతి సురేష్ కుమార్ పరిశ్రమకు సంబంధించిన పూర్తి వివరాలను తెలపవలసిందిగా అడిగితే, కలెక్టర్ ద్వారా రాతపూర్వకంగా లేఖ రాసి తీసుకువస్తే పరిశ్రమ వివరాలు వెల్లడిస్తానని చాలా దురుసుగా మాట్లాడటం జరిగింది.అంతేకాకుండా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అడగగా, కార్మికులకు భద్రత కార్డు ఉందా ?వారికి ఇన్సూరెన్స్ ఉందా?అనేవి అడగగా అవన్నీ మీకు ఎందుకు 500/- ఇస్తా తాగి పడుకోండి అని పత్రికా విలేకరులను అనడం జరిగింది.ప్రజా సమస్యల పైన పోరాడే విలేకరుల పరిస్థితి ఇలా ఉంటే సామాన్యుల పరిస్థితి ఇంకెలా ఉంటుందో అన్నది ఆలోచించాల్సిన విషయం.ఆయన పరిశ్రమకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించలేదు అంటే ఏదో విషయం గోప్యంగా ఉంచుతున్నారని అనుమానం వ్యక్తం అవుతుంది.సాయంత్రం ఆరు తర్వాత ఈ పరిశ్రమ నుండి వెలువడే దుర్వాసన మరియు వ్యర్థాల ద్వారా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అని అడిగితే అసభ్యకర పదజాలం మేనేజర్ సురేష్ కుమార్ వాడాడు




# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ రాజకీయం

-స్థానిక ఎన్నికలు పెట్టె దమ్ములేక... కాలయాపన
-సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి
-బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు

నాగిరెడ్డిపేట్,అక్టోబర్10(ప్రజాజ్యోతి):
బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తుందని,స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టె దమ్ములేక కాలయాపన చేస్తుందని చెల్లని జీవోతో చిల్లర రాజకీయం బడుగుల బతుకులతో చెలగాటం ఆడుతుందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేసారు.శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియటర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెచ్చిన జీవో నెం9 చెల్లదని హైకోర్టు స్టే ఇచ్చిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడిన డ్రామా అని,ప్రభుత్వానికి ముందే తెలిసిన,బీసీ రిజర్వేషన్ల పెంపుతో 50 శాతం పరిమితి దాటుతున్నదని,ఇది సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధమని,రిజర్వేషన్ల కోటా పరిమితిని ఎత్తివేసే అధికారం రాష్ట్ర క్యాబినెట్‌కు లేదని ప్రత్యేక జీవో ఇచ్చి బీసీలను నిట్టనిలువునా మోసం చేసిందని తీవ్రంగా ఆరోపించారు.జీవో నెం9 తో ఎన్నికలకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నామినేషన్ల రోజు ఎక్కడ కూడా ఒక్క నామినేషన్ వెయ్యలేదని అంటే జీవో నెం9 చెల్లదని కాంగ్రెస్ పార్టీకి ముందే తెలుసు అని కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలు పెట్టె దమ్ములేక బీసీ రిజర్వేషన్లపై కాలయాపన చేస్తుందని ఎద్దేవా చేసారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో పార్టీపై వ్యతిరేకత ఉందని గ్రహించిన కాంగ్రెస్ స్థానిక ఎన్నికలు నిర్వహించక రిజర్వేషన్లపై కాలయాపన చేస్తుందని పక్కా రాష్ట్రం తమిళనాడులో ప్రభుత్వం సాంకేతిక సమస్యలతో 69 శాతం రిజర్వేషన్లు సాధించిందని కానీ తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో వాదనలు వినిపించడంలో విఫలమైందని సీఎం



రేవంత్ రెడ్డి బీసీలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డికి బీసీల మీద గౌరవం,అభిమానం ఉంటే చేతిలో ఉన్న పదవులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు.ప్రభుత్వంకు బీసీల పట్ల చిత్త శుద్ధి ఉంటే వారం రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,నాయకులు మోతె శ్రీనివాస్,వెంకట్ రెడ్డి,కృష్ణ,సాయిబాబా,కాంత్ రెడ్డి, నరేష్, దుర్గేష్, మంగలి యాదగిరి,గడ్డమీది దుర్గయ్య,ఫరీద్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పింది బి ఆర్ స్సే

**అడ్లూరు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలముల శంకర్**

సదాశివనగర్ అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)
ఈ నెల 9న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ మీద విమర్శలు చేశారని, మాజీ ఎమ్మెల్యేను గెలిపించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నమ్మి గెలిపిస్తే అధికారం కోసం టిఆర్ఎస్ లో చేరాడన్నాడు. ఆయనకు ఆరు గ్యారంటీలపై మాట్లాడే హక్కు లేదన్నారు. గత ప్రభుత్వంలో ఎంతమందికి రేషన్ కార్డులు మంజూరు చేశారని, రేషన్ కార్డులు లేక ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజలు కోల్పోయారన్నారు. పదేళ్ల పరిపాలనలో ఆస్తులు పెంచుకోవడం తప్ప ప్రజల ఒరిగిందేమీ లేదని అన్నారు. లిక్కర్ కేసులో కవిత ఫోన్ టాపింగ్ లో కేటీఆర్ బిజీ అయిపోయారన్నారు. కాలేశ్వరం కూలేశ్వరం చేసిన ఘనత టిఆర్ఎస్కు దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీల్లో ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. నిరుపేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పల్లెల్లో కొనసాగుతున్నయన్నారు. ఉచిత కరెంటు తో పాటు, మహిళలకు బస్సు ఎన్నో సదుపాయాలను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు టిఆర్ఎస్కు లేదన్నారు. నడిరోడ్డు లో వామన్ రావు దంపతులను హత్య చేయించిన ఘనత టిఆర్ఎస్ నాయకులకే దక్కుతుందన్నారు. గవర్నమెంట్ స్కూల్లో సెలవుల కన్నా ముందు ఒక నెలరోజుల ముందు విద్యార్థులకు యూనిఫార్మ్ అండ్ బుక్స్ ఇవ్వడం జరిగిందని, ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ పోతూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడం సరైనది కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఖబర్దార్ మరొకసారి క కాంగ్రెస్పై విమర్శలు చేయడం మానుకో నీకు టికెట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలో గెలిచి అభివృద్ధి కోసమని నీ స్వార్థం కోసము అమ్ముడుపోయిన వ్యక్తివి నువ్వు నువ్వా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు. ఎందుకంటే కాంగ్రెస్ కార్యకర్తలు వెన్నంటూ ఉండి నీకు చెందాల రూపంలో పైసలు వసూలు చేసి మరి నీ వెన్నంటు ఉండి గెలిపించడం నీ స్వార్థం కోసము అభివృద్ధి కోసమని డబ్బులకు అమ్ముడుపోయిన నువ్వా మాట్లాడేది కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఏందో నీకు తెలుసు తల్లి పాలు తాగి తల్లి రొమ్మును గుద్దింది నువ్వు ఖబర్దార్ మళ్లీ ఇలాంటి అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు



## నిందితునికి 6 నెలల జైలు శిక్ష

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,**

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 10. (ప్రజాజ్యోతి)
17.07.2020 నాడు ఫిర్యాదుదారుడు ఈడెం శివకుమార్, తండ్రి బస్వంత్, వయసు 26 సం, బిచ్కుంద గ్రామం. ఫిర్యాదుదారుని తల్లి, ఈడెం పోచవ్వ, వయసు 60 సం, తేది 17.07.2020 న బిచ్కుందలోని తన ఇంటి నుండి మధ్యాహ్నం సమయంలో జాకెట్ పీసులు కొనుటకు బిచ్కుందలోని మెయిన్ రోడ్డులోని బాలాజీ స్వీట్ హౌస్ ఎదురుగా వెళ్లినపుడు, గుర్తు తెలియని వ్యక్తి "నీ బ్యాంకులో పింఛన్ డబ్బులు వచ్చాయి" అంటూ మాయమాటలతో పక్కనున్న సందులోకి తీసుకెళ్లి, ఆమె మెడలోని సుమారు ఒక తులం బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు కేకలు వేయగా నిందితుడు అక్కడి నుండి పారిపోయినాడు. ఈ విషయమై ఫిర్యాదుదారుడు బిచ్కుంద పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది. పరిశోధనలో భాగంగా చుట్టుపక్కల వారిని విచారించగా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో, చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించగా వచ్చిన ఆధారాలు మరియు పాత నేరస్తుల కదలికల ఆధారంగా పెద్ద ఎడిగి గ్రామానికి చెందిన %ూ1-% వాగ్మా రే దిగంబర్, తండ్రి, రామచందర్, పెద్ద ఎడిగి గ్రామం అనే వ్యక్తిని అరెస్ట్ చేసి విచారించగా, అతడు బంగారాన్ని మాయమాటలతో దొంగిలించి, ఆ బంగారాన్ని పెద్ద ఎడిగి గ్రామానికి చెందిన సుబ్బుర్ వార్ తుకారాం, తండ్రి లక్ష్మణ్(కిరాణషాప్ఓనర్)కి అమ్మినట్లు తెలిపాడు.దొంగ సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తి సుబ్బుర్ వార్ తుకారామ్‌ను కూడా అరెస్ట్ చేసి, ఇద్దరిపై కోర్టులో అభియోగపత్రం సమర్పించడమైనది.%ూ%1 నిందితుడు వాగ్మా రే దిగంబర్, తండ్రి రామచందర్ మరణించడంతో, కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాదారాలను పరిశీలించి, దొంగ సొత్తు కొనుగోలు చేసిన వ్యక్తి సుబ్బుర్ వార్ తుకారాం, తండ్రి లక్ష్మణ్ పై కేసు రుజువైనందున, గౌరవ బిచ్కుంద జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. వినీల్ కుమార్ 6 నెలల జైలు శిక్ష లేదా 3000 వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.పోలీస్ తరపున వాదన వినిపించిన అసిస్టెంట్ పిపి రాజేష్ గౌడ్. ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి బిచ్కుంద ఎస్‌హెచ్‌ఓ పి. సాయన్న ని, ప్రస్తుత బిచ్కుంద ఎస్‌హెచ్‌ఓ ఎ.మోహన్ రెడ్డి ని, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీవోలు పవన్ కుమార్ మరియు సాయిబాబాలను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకం చేయాలి

**రజక సంఘం అధ్యక్షుడు బద్రి స్వామి**



రాజంపేట అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో కులగణన పూర్తి చేసిన అనంతరం రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసి, అసెంబ్లీ, మండలిలో బిల్లు ఆమోదించిన తర్వాత అన్ని పార్టీల మద్దతుతో గవర్నర్ వద్దకు పంపిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్ వెంటనే సంతకం చేయాలని రాజంపేట రజక సంఘం అధ్యక్షుడు బద్రి స్వామి%-% డిమాండ్ చేశారు. రజక కులం చాలా వెనుకబడిన వర్గమని, బీసీ రిజర్వేషన్ చట్టబద్ధత పొందితే రజక సమాజానికి రాజకీయ పరంగా అన్ని హక్కులు లభిస్తాయని, విద్యార్థులకు విద్య, ఉపాధి అవకాశాలు విస్తృతంగా కలుగుతాయని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఆర్డినెన్స్‌పై త్వరితగతిన సంతకం చేయడం ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కబడ్డీ, వాలీబాల్ జిల్లాస్థాయి టోర్నమెంట్

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 10 ప్రజా జ్యోతి
తేదీ 13 10 2025 నాడు ఉదయం 10:00 గంటలకు కామారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ( ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో అండర్ 14 బాలబాలికల కబడ్డీ పోటీలు అలాగే అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది . ఈ పోటీలు గవర్నమెంట్ ఆర్ట్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుంది . ఈ పోటీలలో కామారెడ్డి జిల్లా నుంచి 8 జోన్లు పాల్గొననున్నాయి. అండర్ 14 విభాగంలో బాలుర మరియు బాలికలు 8 జోన్లు పాల్గొనడం జరుగుతుంది అలాగే అండర్ 17 విభాగంలో బాలబాలికలు 8 జోన్లుగా పాల్గొనడం జరుగుతుంది. అండర్ 14 విభాగంలో పాల్గొను క్రీడాకారుల యొక్క వయస్సు 1.1.2012 తర్వాత జన్మించి ఉండాలి. అలాగే అండర్ 17 విభాగంలో పాల్గొను క్రీడాకారులు 1.1.2009 తర్వాత జన్మించి ఉండాలని ఎస్ జి ఎఫ్ క్రీడల నిర్వహణ కార్యదర్శి కె.హీరాలాల్ తెలియజేశారు.

## నూతన కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక



రామారెడ్డి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్ల బైరు యాదవ్,ఉపాధ్యక్షులు దోమకొండ రాజు యాదవ్, జనరల్ సెక్రెటరీ మాదాస్ శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమెంతలు లక్ష్మారెడ్డి, కోశాధికారి కుర్రి శంకర్, బిసి సెల్ అధ్యక్షులు చింతల రవీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, సలహా దారులు బచ్చ సుధాకర్,దోకి లచ్చయ్య, కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో నూతన పాలకవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.



## నియోజక వర్గ స్థాయి కబడ్డీ పోటీలు ...


నాగిరెడ్డిపేట్,అక్టోబర్10(ప్రజాజ్యోతి)
విద్యార్థుల్లో మానసిక ఉల్లాస పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను బొల్లారం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గ స్థాయి కబడి పోటీలలో భాగంగా మూడు మండలాలు చెందిన అండర్ 14 అండర్ 17 బాల బాలికలను జిల్లాస్థాయిలో నిర్వహించే కబడ్డీ పోటీలకు 48 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పోటీలు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 13 నుంచి 16 వరకు నిర్వహించనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు సుకుమార్ గౌడ్, ఎల్లారెడీ, గాంధారి మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రామారెడ్డి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)
రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో వెలసిన దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ కాలభైరవ స్వామి వారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ శాసనసభ్యులు స్వామి వారిని శుక్రవారం దర్శించుకున్నారు. తదుపరి ఆలయ సిబ్బంది సన్మానించి తీర్థ ప్రసాదాలతో స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి సి ఏ సర్టిఫికెట్ల పంపిణీ




కామారెడ్డి రూరల్ అక్టోబర్ 10 ప్రజా జ్యోతి
కామారెడ్డి: చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో లిఎన్ సి సి ఏ సర్టిఫికేట్ పరీక్షలో ఉత్తీర్ణులైన కేడెట్లకు సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి లినిజామాబాద్ కు చెందిన హవాల్దార్ శ్రీకాంత్ గారు అతిథిగా విచ్చేసి విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సాయి రెడ్డి గారుఅధ్యక్షత వహించగా, ఎం సి సి ఇన్‌చార్జ్ శ్రీ ప్రవీణ్ కుమార్ గారుసమన్వయం చేశారు. హవాల్దార్ శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ఎం సి సి అనేది క్రమశిక్షణ, నాయకత్వం, సేవా భావం, దేశభక్తి వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించే అద్భుత వేదిక. విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాలిఅని సూచించారు. ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్ సి సి లో పాల్గొన్న విద్యార్థులు తమ శిక్షణ ద్వారా పొందిన క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతా భావం, దేశ సేవా స్ఫూర్తిని తమ జీవితంలో ఆచరించాలి. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశాభిమానం పెంపొందించడానికి ఉపయుక్తం అని తెలిపారు. ఎన్ సి సి అధికారి ప్రవీణ్ కుమార్ గారు మాట్లాడుతూ మా పాఠశాల కేడెట్లు ప్రతి సంవత్సరం వివిధ రాష్ట్రస్థాయి మరియు జాతీయ స్థాయి శిబిరాలలో పాల్గొని పాఠశాలకు గౌరవం తెస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని కేడెట్లు అధిక లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాము అని పేర్కొన్నారు.

## రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సిఎం రేవంత్ రెడ్డి

**పూలమాల వేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి**



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 10 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీ నర్సమ్మ గత నెల 29న మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ బోర్గాం (పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.
హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న ముఖ్యమంత్రిని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద జిల్లా పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తు మధ్య ఆహ్వానించారు. అనంతరం కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమారెడ్డి కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాతృమూర్తి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి భూపతి రెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భూపతి రెడ్డి మాతృమూర్తికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రితో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేముల నరేందర్ రెడ్డి, మొహమ్మద్ అలీ షబ్బీర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, రాష్ట్ర ఖజానా అభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, డీసీసీ అధ్యక్షులు మానల మోహన్ రెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, ఎఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ ఐడీసీఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, ఉమ్మాజీ నరేష్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు పలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ హెలిప్యాడ్ చేరుకుని, హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.

## మాలల విస్తృత స్థాయి సమావేశం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 10 (ప్రజా జ్యోతి)
నిజామాబాదులో మాలల విస్తృతస్థాయి సమావేశం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి మన మాలలకు తీరని అన్యాయం చేసిన విషయం మనందరికీ తెలిసిందే. మనకు జరిగిన అన్యాయంపై భవిష్యత్తులో మనం ఎలా ముందుకు వెళ్లాలి అనే అంశంపై చర్చించడానికి, జిల్లా కేంద్రంలో గల కంటేశ్వర్ రోడ్ శ్రీరామ గార్డెన్ లో మాలల విస్తృతస్థాయి సమావేశం 12వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నామని డివిజన్ అధ్యక్షుడు తలారి సాయన్న తెలిపారు. ఈ మాలల విస్తృత స్థాయి సమావేశంలో. ఎస్సీ వర్గీకరణలో మాలలకు జరిగిన అన్యాయంపై చర్చ. రోస్టర్ పాయింట్ కేటాయింపు విధానంలో మనకు జరిగిన అన్యాయం పై చర్చ. భవిష్యత్తు కార్యచరణ. గ్రూప్1, గ్రూప్2, లో ఉద్యోగం సాధించిన మాల కుల అభ్యర్థులకు సన్మానం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. మాల సంఘాల నుండి ఒక్కొక్క సంఘము నుండి నలుగురు సభ్యులు రావాలని మాలలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష కార్యదర్శులుగా చొక్కం దేవిదాస్ నంది వినయ్ కుమార్ ఉంటారని ఆయన తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన వినయ్ రెడ్డి



ఆర్మూర్, అక్టోబర్ 10( ప్రజాజ్యోతి)
ఆర్మూర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, తల్లి 11 రోజుల క్రితం మరణించడంతో 12 రోజుల కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా కు రావడంతో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు కార్యకర్తలు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కు ధైర్యంగా ఉండాలని ధైర్యాన్ని చెప్పారు. జిల్లాలో ముఖ్యమంత్రి రావడంతో ట్రాఫిక్ నిబంధనలను పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేశారు.

## డిస్టిక్ జోనల్ కు ఎంపికైన ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు




నిజామాబాదు రూరల్: అక్టోబర్, 10 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు..బి.హారిక,యం.అక్షయ్ అండర్ 17 వాలీబాల్ యం.సాయితేజ,యస్.అక్షర,పీ.శ్రీనిత అండర్ 14 కబడ్డీ జట్లకు ఎంపికయ్యారని ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు. శనివారం గన్నారం లో జరిగిన వాలీబాల్, కబడ్డీ జోనల్ సెలక్షన్లో పాల్గొని ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, పీ డి నక్క కిషన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## భీమ్‌గల్ ఆర్ ఎం బి రోడ్డు పనులు ప్రారంభం



బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి10 అక్టోబర్ నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న భీమ్‌గల్ నుండి బడా భీంగల్ వెల్లె ఆర్ ఎం బి రోడ్డు పనులు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి సీతక్క చొరవతో శుక్రవారం ప్రారంభం అయ్యాయి.ఈ పనుల ప్రారంభానికి కృషి చేసిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్,రాష్ట్ర కో ఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి కు భీమ్‌గల్ మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షులు జెజె నర్సయ్య,మాజీ ఎంపీపీ కన్నె సురేందర్,మల్లెల లక్ష్మణ్,దేవేందర్,వాక మహేష్,సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి, ఉపాధ్యక్షుడు గంగా మోహన్, గంగారపు లింబాద్రి,జలంధర్,షాదుల్లా, ఆర్ఎంబి ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ షాపు నిర్వాహకులు సిండికేట్?

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 10. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎక్కడ లేని విధంగా పుట్టగొడుగుల్లా వెలిసిన బంగారు షాపులు, ప్రభుత్వ నిబంధనలు వీరికి వర్తించవా..? నూతన షాపులకు లైసెన్స్ లు జారీ ఎప్పుడు జరిగింది, అదేవిధంగా పాత షాప్ లకు లైసెన్స్ రెన్యువల్ ఏ స్థాయిలో చేశారు. అనే వివరణ సంబంధిత అధికారుల వద్ద వివరణ శూన్యం?

**విచ్చలవిడిగా క్రయవిక్రయాలు...!**

జిల్లా కేంద్రంలో అక్రమంగా ప్రభుత్వ నిబంధనలను విస్మరించి క్రయవిక్రయాలు జరుపుతున్న సిండికేట్ వ్యాపారస్తులు, వీరి ఆగడాలు అంతా ఇంతా కాదు రోజురోజుకు మితిమీరిపోతున్నారని స్థానికుల విశ్వసనీయ సమాచారం ప్రతి షాపు యజమాని సిండికేట్ గా మారిన వైనం వారు అమ్మే బంగారం ఖరీదు సిండికేట్ యజమాని నిర్ణయిస్తారు.

**అందరి వద్ద ఒకే సమాచారం..?**

ఏదైనా సందర్భం వచ్చి అమ్మకం దారుడు ఏదైనా బంగారు వస్తువును అమ్మడానికి ఏదైనా ఒక షాప్ కి వెళితే అక్కడ చెప్పిన రేట్ కు అమ్మాలి. లేదని వెనుతిరిగినచో మిగతా షాపులకు సమాచారం క్షణాలలో వెళుతుంది. విక్రయదారుడు ఏ షాప్ కి వెళ్లిన మేం కొనడం లేదు వద్దండి. ఇంకా ఎక్కడైనా అమ్ముకోండి మేము కొనం అనడంలో మతలాబు, మర్మం ఇట్టే తెలిసిపోతుంది అనడానికి ఇదే కారణం.

**బంగారం రేటు పదిలమేనా..?**

బంగారం స్టాక్ మార్కెట్ పై ఆధారపడి ఉంటుంది అన్న విషయం అందరికీ తెలిసిన విషయమే అయితే రోజురోజుకు బంగారం ధర హెచ్చుతగ్గులు జరుగుతుంటాయి. అయితే ఈ సిండికేట్ వ్యాపారస్తులు చీకటి వ్యాపారాన్ని మొదలుపెట్టి బంగారాన్ని తక్కువ రేటుకు ఎక్కువ మొత్తంలో కొనుక్కోలు చేసి ఎక్కువ రేటు సమయంలో బ్లాక్ చేసిన బంగారాన్ని బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని విశ్వాసనీయ సమాచారం.?

**లైసెన్సులు పదిలమేనా..?**

అధికార యంత్రాంగం జారీ చేసే క్రయవిక్రయాల లైసెన్సులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన దాఖలాలు లేవని విశ్వసనీయ సమాచారం. అదేవిధంగా జిల్లా కేంద్రంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న కొత్త కొత్త షాపులు వాటిపై నిఘాలేని అధికార యంత్రాంగం గత కొన్ని సంవత్సరాల నుండి ఇప్పటివరకు పర్యవేక్షణ కరువై ఇప్పటివరకు గోల్డ్ షాప్ ల పైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు..? ఇదంతా చీకటి వ్యాపారం అధికారులకు అనుసరణలో జరుగుతుందా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి?

పెరుగుతున్న బంగారానికి స్టాక్ లేదు..?
కొనుగోలుదారుడు ఈ మధ్యకాలంలో బంగారం కొనడానికి షాప్ కు వెళ్తే నో స్టాక్ బంగారం లేదు..? రోజురోజుకు రేటు పెరుగుతున్న సందర్భంగా బంగారం అమ్మడం లేదు అనే సమాధానం అనేక షాప్ ల వాళ్ళు చెబుతున్న సందర్భం..? బంగారం హెచ్చుతగ్గులు దేవుడెరుగు కొన్ని సందర్భాలలో పెండ్లిల్లు శుభకార్యాలకు బంగారంతో చేసిన వస్తువులను వాడడం ఆనవాయితీ అలాంటిది కొనుగోలుదారులను నిరాశలు చేస్తున్న చీకటి వ్యాపారస్తులు ఇకనైనా అధికారులు స్పందించి ఈ చీకటి దందాకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## రైల్వే బ్రిడ్జిలకు నిధులు విడుదల చేయాలి



నిజామాబాద్ రూరల్ అక్టోబర్, 10 (ప్రజా జ్యోతి)
బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు పైడి రాకేష్ రెడ్డి ధన్ పాల్ సూర్యనారాయణ ఇద్దరు ప్రధాన కార్యదర్శులతో కూడిన బృందం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిజామాబాద్ కలెక్టర్ కార్యాలయంలో కలవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా చేపడుతున్న పలు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మా ణాలు, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న నిధులను విడుదల చేయకపోవడంతో ఆర్వో బి పనులు నత్త నడకన కొనసాగుతున్నాయని. కాంట్రాక్టర్ల బిల్లులను తక్షణమే చెల్లించి మాధవ నగర్, అడివి మామిడిపల్లి, అర్సపల్లి ఆర్వోబీల నిర్మాణాలను భరత గతిన పూర్తిచేసి తక్షణమే ప్రజలకు వినియోగంలో తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగా, నిధుల విడుదలకు పూర్తిగా సహకరిస్తానని ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.

రెంజల్, అక్టోబర్ 10 ( ప్రజాజ్యోతి ) : రెంజల్ మండలం లోనివరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి. చట్టం రెంజల్ : రెంజల్ మండల పరిధిలో అంబేద్కర్ నగర్, రెంజల్, నీలా, బోర్గం గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా డి టి మహేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు దృష్టిలో పెట్టుకుని దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రతిష్టాత్మకంగా నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడ్ కు 2389 రూపాయలు. కామన్ రకం వరి ధాన్యానికి 2369 రూపాయలు. కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి అధిక లాభాలు పొందాలని ఆకాంక్షించారు. రైతులు వరి ధాన్యాన్ని ఎండబెట్టి17% తేమ శాతం అనుకూలంగా రైతులు కొనుగోలు కేంద్రాలను ద్వారా విక్రయించి ఐకెపి సిబ్బంది కి సహకరించాలని కోరారు. విక్రయించిన వరి ధాన్యాన్ని డబ్బులు ఎప్పటికప్పుడు బ్యాంకులో జమ చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మోహన్,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, మండల మహిళా సమైక్య కోశాధికారి సునీత, గ్రామ సంఘాల అధ్యక్షులు, రైతులు, సీసీలు శివకుమార్, కృష్ణ, శ్యామల, భాస్కర్, సిఏలు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి అక్టోబర్ 10
నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రంలో నంది గల్లి లో వరి కొనుగోలు కేంద్రం ను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శివ సాయి నరసయ్య సొసైటీ సి ఓ రవి, భీంగల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జై జై నరసయ్య మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ తోట సతీష్ వాకా మహేష్ డైరెక్టర్ స్వామి రాజు లింబాద్రి బాలయ్య మాజీ కౌన్సిలర్ లింబాద్రి దశ గౌడ్ పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు

## గడ్కోల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ జనార్దన్ రెడ్డి



నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 10 (ప్రజా జ్యోతి) నిజామాబాదు రూరల్ ధర్పల్లి మండలం హొన్నాజీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో శుక్రవారం ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గడ్కోల్ గ్రామంలో సొసైటీ చైర్మన్ వెంకంగారి జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు, కమ్మర్పల్లి ఏఎంసి డైరెక్టర్ సంపత్ రెడ్డి మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ తలారి గంగారం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పెద్దమనుషులు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ ఇచ్చే మద్దతు ధర గ్రేట్ ఏ 2389, కామన్ 2369 రూపాయలుగా నిర్ణయించారని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని విక్రయించి లాభాలు పొందాలని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకంగారి జనార్దన్ రెడ్డి, సీఈఓ గంగ నర్సయ్య,డైరెక్టర్ మామిడి రాములు, కమ్మర్ పల్లి ఏఎంసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి తలారి గంగారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలి

కామారెడ్డి ప్రతి నిధి అక్టోబర్ 10 ప్రజా జ్యోతి

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలో రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మిలి ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి డిమాండ్ చేశారు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా 4వ మహాసభ ఈరోజు జిల్లా కేంద్రంలో జరిగింది ఈ మహాసభకు జయలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు

కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పట్ల తీవ్రమైన వివక్షతను ప్రదర్శిస్తుందని విమర్శించారు కరోనాకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడిన ఆశా వర్కర్లను డబ్ల్యూహెచ్ఓ సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఆశా వర్కర్ల సేవలను గుర్తించి గౌరవించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మాత్రం సరైన గుర్తింపు గౌరవాన్ని కల్పించడం లేదని విమర్శించారు నిర్దిష్టమైన పనిగంటలు లేకుండానే వెట్టి చాకిరి చేయిస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు మహిళా శ్రామికులైన ఆశా వర్కర్ల శ్రమను కేంద్ర ప్రభుత్వం చులకనగా చూస్తుందని పేర్కొన్నారు ఆశా వర్కర్లు లేకపోతే గ్రామీణ ప్రాంత వైద్య సేవలు పూర్తిగా స్తంభించిపోతాయని తెలిపారు ఆశా వర్కర్లకు పని కేంద్రాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అర్హతను బట్టి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 18 వేల రూపాయలు వేతనం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా ధర్నాలు పోరాటాలు నిర్వహించకుండా పోలీసులు ఉపయోగించి నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అరెస్టులు చేస్తూ కేసులు బనాయిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని విమర్శించారు కార్మిక హక్కుల్ని అరించటంలో కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగించడంలో కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఒకే విధమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు 50 లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు ఇప్పటివరకు ఎందుకు జీవో విడుదల చేయలేదో సమాధానం చెప్పాలని నిలదీశారు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చనిపోతే అంత్యక్రియలు ఖర్చు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు సమస్యల పరిష్కారం కోసం పోరాటమే మార్గమని పేర్కొన్నారు సిఐటియు నిర్వహించిన పోరాటాల వల్లనే ఆశా వర్కర్లకు గుర్తింపు వచ్చిందని తెలిపారు అసలు వేతనమే లేని స్థానంలో నుండి 9900 వేతనం పొందేటువంటి స్థాయికి ఆశ వర్కర్లు వచ్చారంటే అందుకు సిఐటియు పోరాటాలే కారణమని తెలిపారు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు మహాసభల ప్రారంభ సూచకంగా సిఐటియు జెండాని ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి గారు ఆవిష్కరించారు ఈ మహాసభల్లో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు గత మూడు సంవత్సరాల కాలంలో ఆశా వర్కర్లు నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలను జిల్లా కార్యదర్శి రాజశ్రీ మహాసభ ముందు ఉంచారు

ఈ జిల్లా మహాసభకు జిల్లా అధ్యక్షురాలు ఇందిరా అధ్యక్ష వహించగా సిఐటియు జిల్లా నాయకులు రాజనర్సు బుధవారం అరుణ్ కుమార్ వీరయ్య మోహన్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక మాధ్యమాలకు బానిసలు కావద్దు

ఎల్లారెడ్డి అక్టోబర్- 10(ప్రజా జ్యోతి)

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేటి యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావము అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.కళాశాల విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పోటీలలో కళాశాల స్థాయిలో మొదటి స్థానం పొందిన విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలను విజ్ఞానం పెంపొందించుకోవడానికి మాత్రమే ఉపయోగించుకోవాలి, పక్కదారి పట్టించే అంశాల జోలికి పోవద్దన్నారు. సామాజిక మాధ్యమాలకు బానిసలుగా మారితే అది మన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రకాంత్, టీఎస్ కే సి ఇన్చార్జ్ శివకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ చంద్రకాంత్, రాణి, సైన్స్ విభాగం ఇంచార్జ్ అరుణ్ కుమార్, అధ్యాపకులు శశిధర్, కృష్ణ ప్రసాద్, మోహిన్, మహముద్, దశరథ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

రామారెడ్డి అక్టోబర్ 10 ( ప్రజా జ్యోతి)

రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను వినియోగదారులకు అందుబాటులో సమస్యల పరిష్కారం కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మాట్లాడుతూ టి జి ఎన్ పి డి సి ఎల్ పరిధిలో గల నిజామాబాద్ అదిలాబాద్ కామారెడ్డి నిర్మల్ మంచిర్యాల్ తదితర సంబంధిత జిల్లాలకు సంబంధించి వాటి పరిధిలో గల వినియోగదారుల విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ ఫోరం నిజామాబాద్ లో కార్యాలయము ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వినియోగదారులకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే విద్యుత్ సరఫరా లో లేదా సేవలోపం ఉన్నట్లయితే ఫోరం కు ఫిర్యాదు చేయవచ్చునని, ఈ యొక్క ఫిర్యాదును పురాతపూర్వకముగా సర్వీస్ కనెక్షన్ నెంబర్ తో బాధితుల పూర్తి చిరునామాతో పోస్టు ద్వారా గాని మెయిల్ ద్వారా గాని వ్యక్తిగతంగా గాని వాట్సాప్ ద్వారా గాని సంబంధిత కార్యాలయానికి పంపించినట్లయితే ఫిర్యాదుల లను పరిశీలించి సంబంధిత పరిష్కార వేదిక ద్వారా వినియోగదారుల వద్దకు వచ్చి సమస్యల పరిష్కారానికి సంబంధించిన వివరాలు సేకరించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించుటకు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారులు, రైతులు, గృహ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదిలో విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడకూడదు

### ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియేంటేషన్ కార్యక్రమం

ఎల్లారెడ్డి అక్టోబర్ -10(ప్రజా జ్యోతి)

డిగ్రీ విద్యార్థులు తరగతి గదిలో మొబైల్ ఫోన్ వాడకూడదని ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నారాయణ తెలిపారు. శుక్రవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు కళాశాలకు రెగ్యులర్ గా తరగతులకు హాజరుకావాలని, ఐడి కార్డు అందరు ధరించాలని,తరగతి గదిలో మొబైల్ ఫోన్ వాడకూడదు అని, క్రమశిక్షణ, శుభ్రత పాటించాలని,అకడమిక్ కార్యక్రమాలలో, గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ప్రిన్సిపాల్ సూచించారు. విద్యార్థులు కళాశాల లైబ్రరీని వినియోగించుకోవాలని కంప్యూటర్ ల్యాబ్ లో ఉన్న కంప్యూటర్స్ విద్యను అభ్యసించాలని విద్యార్థులకు తెలిపారు. కామర్స్ విభాగం కెరీర్ గైడెన్స్ సెల్ లో ప్రతి విద్యార్థి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని, ఉన్నత విద్యలో ఉన్న ప్రతి అంశాలను నేర్చుకోవాలి అని విద్యార్థులకు తెలియజేసారు.జాతీయ సేవ పథకం అధికారులు రాణి మేడం, చంద్ర కాంత్ లు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల క్యాంపస్ ను శుభ్రంగా ఉంచుకోవాలని క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేస్తాము అని తెలిపారు.కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు అసోసియేట్ ప్రొఫెసర్ ప్రభాకర్ రావు మాట్లాడుతూ కళాశాల లో ఉన్న పుస్తకాలు చదువాలని లైబ్రరీ లో ఉన్న బుక్స్ వాడుకోవాలి అని తెలిపారు. కళాశాల కెమిస్ట్రీ విభాగం అధిపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ బ్లాగ్ ను విద్యార్థులకు అందుబాటులో ఉంచామని విద్యార్థులు స్కాన్ చేసి అందులో లభించే బుక్స్ ను చదువుకోవాలి అని, సైన్స్ విద్యార్థులకు కొరకు యుట్యూబ్ లో అప్లోడ్ చేసిన తమ వీడియోస్ క్లాస్ లు విని చదివి అందరు పాస్ కావాలి అని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగనీక,డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దురాజు, కృష్ణప్రసాద్,శశిధర్,చంద్ర కాంత్,,సురేష్ రెడ్డి, కీర్తి స్వప్న,కిరణ్ కుమార్ ,మోయిన్, దశరథ్, మహమూద్, కళాశాల సూపరింటెండెంట్ వసంత లక్ష్మి నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.